కార్యకర్తల్లో ఉత్సాహం నింపిన గులాబీ అధినేత ప్రసంగం

గంధం జ్యోత్స్న

రామంతాపూర్,ఏప్రిల్ 28: వరంగల్‌లో ఆదివారం జరిగిన బీఆర్ఎస్ రజతోత్సవ సభలో మాజీ సీఎం కేసీఆర్ ప్రసంగం కార్యకర్తల్లో నూతనోత్సాహం నింపిందని రామంతాపూర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ గంధం జ్యోత్స్న నాగేశ్వర్‌రావు అన్నారు. బీఆర్ఎస్ కార్యకర్తలు సభ అనంతరం ఎంతో ఉత్సాహంగా ఇంటికి వచ్చారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వైఫల్యాలను ఎండగట్టడంలో అధినేత ప్రసంగ ఆకట్టుకుందన్నారు. సభకు వచ్చిన లక్షలాది మంది కార్యకర్తలు స్వచ్ఛందంగా వచ్చారన్నారు. రాబోయే రోజుల్లో కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజల్లో మరింత వ్యతిరేకత వస్తుందన్నారు. ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలకు వివరిస్తామన్నారు. వాగ్దానాలను అమలు చేయడంలో ప్రభుత్వం విఫలమైందన్నారు. బీఆర్ఎస్ కార్యకర్తలు పార్టీని బలోపేతం చేస్తారన్నారు.

ఉగ్రదాడిపై నిరసన ర్యాలీ

రామంతాపూర్: పెహల్గాంలో జరిగిన దాడికి నిరసనగా శివాజీ యూత్ అసోసియేషన్ రామంతాపూర్ ఆధ్వర్యంలో అరోరా కాలేజీ నుంచి శివాజీ చౌక్ వరకు నిరసన ర్యాలీ నిర్వహించారు.

చర్లపల్లి: కశ్మీర్ పెహల్గాంలో పర్యటకులపై ఉగ్రవాదులు చేసిన దాడులకు నిరసనగా చర్లపల్లి డివిజన్ శివసాయినగర్ కాలనీవాసులు కొవొత్తుల ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

4న అంబేద్కర్ సంఘం మండల స్థాయి సమావేశం

కీసర: మే 4న ఉదయం 10గంటలకు అంబేద్కర్ సంఘం మండల స్థాయి సమావేశాన్ని నిర్వహిస్తామని మండల అంబేద్కర్ సంఘం అధ్యక్షులు కొమ్ము సుదర్శన్, ప్రధాన కార్యదర్శి తుడుం శ్రీనివాస్‌లు తెలిపారు. కీసరదాయరలోని మల్లనగుడి వద్ద సోమవారం ప్రత్యేక సమావేశాన్ని మండల అంబేద్కర్ సంఘం కమిటీ సభ్యులు నిర్వహించారు..ఈ సమావేశానికి విజయవంతం చేయాలని కోరారు.

అల్వాల్ సర్కిల్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణిలో ప్రజలు నుంచి ఫిర్యాదులను స్వీకరిస్తున్న డీసీ శ్రీనివాస్ రెడ్డి

కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రజావాణిలో ప్రజల సమస్యలు తెలుసుకుంటున్న జిల్లా రెవెన్యూ అధికారి హరిప్రియ

ప్రజావాణి సమస్యలను వెంటనే పరిష్కరించాలి

మేడ్చల్ కలెక్టరేట్, ఏప్రిల్ 28: ప్రజావాణి సమస్యలను వెంటనే పరిష్కరించాలని జిల్లా రెవెన్యూ అధికారి హరిప్రియ సూచించారు. కలెక్టరేట్‌లో సోమవారం నిర్వహించిన ప్రజావాణిలో వివిధ సమస్యలపై వచ్చిన ప్రజల నుంచి 68 వినతులను డీఆర్ఓ స్వీకరించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజావాణికి ఫిర్యాదులపై దృష్టి సారించాలని, వారి సమస్యలను తెలుసుకొని పరిష్కరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

మల్కాజిగిరి: ప్రజావాణిలో వచ్చిన ఫిర్యాదులను త్వరగా పరిష్కరిస్తామని అల్వాల్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి అన్నారు. సోమవారం అల్వాల్ సర్కిల్ కార్యాలయంలో ప్రజావాణిలో వెంకటాపురంలో అక్రమంగా రోడ్డు ఆక్రమించి పెద్ద బిల్డింగ్‌ను నిర్మించారని, ఎన్నిసార్లు చెప్పినా వినకపోవడం నంది నిర్మలారెడ్డి ఫిర్యాదు చేశారు. పార్కును ఆక్రమించుకుని వాహనాలను అందులో పార్కు చేస్తున్నారని జేఏసీ నాయకులు సురేందర్ రెడ్డి ఫిర్యాదు చేశారు.

కాప్రా:కాప్రా సర్కిల్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి మూడు ఫిర్యాదులు అందాయి. టౌన్ ప్లానింగ్ విభాగానికి సంబంధించి రెండు ఫిర్యాదులు, ఇంజినీరింగ్ విభాగానికి సంబంధించి ఒక ఫిర్యాదు అందినట్టు అధికారులు తెలిపారు.

ఎర్లీ బర్డ్ గడువు రెండు రోజులే..

కాప్రా,ఏప్రిల్ 28: ముందస్తు ఆస్తి పన్ను చెల్లించడం ద్వారా 5 శాతం రిబేట్ లభించే ఎర్లీ బర్డ్ ఆస్తి పన్ను చెల్లింపు గడువు మరో రెండు రోజుల్లో ముగియనుంది. ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకొని ప్రస్తుత సంవత్సరానికి సంబంధించిన ఆస్తిపన్నులు వెంటనే చెల్లించాలని సర్కిల్ డిప్యూటీ కమిషనర్ డి.జగన్ కోరారు. ఎర్లీ బర్డ్ పథకం కింద సోమవారం వరకు రూ.23.40 కోట్లు ముందస్తు ఆస్తి పన్ను వసూలైనట్లు డీసీ తెలిపారు.

మేడేను జయప్రదం చేద్దాం

జవహర్‌నగర్, ఏప్రిల్ 28: ప్రంపచమంతా కార్మికులు జరుపుకునే పండుగ మేడేను జయప్రదం చేద్దామని సీపీఐ జిల్లా ప్రధాన కార్యదర్శి తోటపల్లి శంకర్ అన్నారు. జవహర్‌నగర్ కార్పొరేషన్ గిరి ప్రసాద్‌నగర్‌కాలనీలో సీపీఐ పార్టీ కార్యాలయంలో సోమవారం భవన నిర్మాణ కాప్రా మండల అధ్యక్షుడు సత్యం ఆధ్వర్యంతో సీపీఐ మేడ్చల్ జిల్లా ప్రధాన కార్యదర్శి తోటపల్లి శంకర్ సమక్షంలో మేడే గోడ పత్రిక ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా శంకర్ హాజరయ్యారు.అనంతరం పార్టీ నాయకులతో కలిసి మేడే వాల్ పోస్టర్‌ను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు యాదగిరి, బానోత్‌రాజునాయక్, ఎల్లయ్య, శ్యామ్‌దాస్, నాని, సూర్యం తదితరులు పాల్గొన్నారు.

మేడే గోడ పత్రికను ఆవిష్కరణ చేస్తున్న సీపీఐ జిల్లా ప్రధాన కార్యదర్శి శంకర్

కార్మికుల సంక్షేమానికి యువజన పరిషత్ యూనియన్ కృషి


సమావేశంలో పాల్గొన్న ఈసీఐఎల్ కార్మికులు, నాయకులు

చర్లపల్లి, ఏప్రిల్ 28 : ఈసీఐఎల్ పరిశ్రమలోని కార్మికుల సంక్షేమానికి ఈసీఐఎల్ యువజన పరిషత్ యూనియన్ కృషి చేస్తుందని యూనియన్ ప్రధాన కార్యదర్శి అజ్మీర వీర్ నాయక్ పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వ సంస్థ ఎలక్ట్రానిక్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్(ఈసీఐఎల్) యువజన పరిషత్ యూనియన్ 33వ వార్షికోత్సవ సమావేశం సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈసీఐఎల్ సంస్థలో నిలిచిపోయిన రిక్రుట్‌మెంట్‌ను త్వరలో ప్రారంభించేలా యూనియన్ కృషి చేస్తుందన్నారు. అనంతరం కార్మికులకు యూనియన్ నాయకులు మిఠాయిలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో యువజన పరిషత్ అధ్యక్షుడు సుందర్‌లాల్, గౌరవ అధ్యక్షుడు ఎండీ. హైదర్ అలీ, యూనియన్, ఈసీఐఎల్ కార్మికులు ప్రవీణ్, రమేశ్, సుభాంజన, సమీర్, సోనాబాయి, భీమ్ రావు, వెంకటేశ్, కరణ్‌సింగ్, కోటేశ్వర్‌రావు, ఆర్.రమేశ్, రవీలతో పాటు అధిక సంఖ్యలో అధికారులు, కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

గుర్తు తెలియని వృద్ధుడు మృతి

మల్కాజిగిరి, ఏప్రిల్ 28 : గుర్తుతెలియని వృద్ధుడు మృతి చెందిన సంఘటన మల్కాజిగిరి పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసుల కథనం ప్రకారం.. మౌలాలిలోని ఎల్‌పీజీ పెట్రోల్ పంపు వద్ద గుర్తుతెలియని వృద్ధుడు(60) అపస్మారక స్థితిలో పడి ఉన్నాడని స్థానికులు పోలీసులకు సమాచారం ఇచ్చారు. వెంటనే సంఘటనా స్థలానికి వెళ్లి పరిశీలించడంతో అప్పటికే వృద్ధుడు మృతి చెందినట్లు గుర్తించారు. పోలీసులు కేసు నమోదు చేసుకొని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గాంధీ మార్చురీకి తరలించారు.

మున్సిపల్ కార్మికుల జీతాలు వెంటనే చెల్లించాలి

అదనపు కలెక్టర్ రాధికా గుప్తాకు వినతిపత్రాన్ని అందజేస్తున్న సీఐటీయూ నాయకులు, కార్మికులు

మేడ్చల్ కలెక్టరేట్, ఏప్రిల్ 28: మున్సిపల్ కార్మికుల పెండింగ్ జీతాలు వెంటనే చెల్లించాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షులు, కార్యదర్శి అశోక్, చంద్రశేఖర్ డిమాండ్ చేశారు. జీతాలు చెల్లించాలని జిల్లా అదనపు కలెక్టర్ రాధికా గుప్తాకు వినతిపత్రాన్ని అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ నిజాంపేట్, దుండిగల్, దమ్మాయిగూడ మున్సిపాలిటీల్లో పనిచేస్తున్న కార్మికుల మూడునెలలు పెండింగ్ జీతాలు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. నెలలు తరబడి జీతాలు పెండింగ్‌లో ఉండడంతో కార్మికులు చాలా ఆర్థిక ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నిసార్లు స్థానిక అధికారులకు విన్నవించుకున్నా జీతాలు చెల్లించటం లేదని, కార్మికుల ఆర్థిక ఇబ్బందులను గుర్తించి వెంటనే పెండింగ్ జీతాలు చెల్లించేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రతినెల 10వ తేదీ లోపు జీతాలు వచ్చేలా ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.లేని పక్షంలో కలెక్టర్ ఆఫీస్ వద్ద ధర్నా చేపడతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు ఉన్నికృష్ణ శ్రీనివాస్, కార్మికులు తదితరులు, పాల్గొన్నారు.

నేటి నుంచి వేంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు షురూ

కేపీహెచ్‌బీ కాలనీ, ఏప్రిల్ 28 : కేపీహెచ్‌బీ కాలనీ డివిజన్ శ్రీలా పార్క్ ప్రైడ్ లోని శ్రీ మదలర్మేల్ మంగ, పద్మావతి సమేత శ్రీలక్ష్మి వేంకటేశ్వర స్వామి ఆలయ త్రయోదశ వార్షిక బ్రహ్మోత్సవాలు మంగళవారం నుంచి ప్రారంభం కానున్నాయి. ఆరు రోజుల పాటు జరిగే వేడుకల కోసం ఆలయాన్ని సర్వాంగ సుందరంగా ముస్తాబు చేశారు. మంగళవారం ఉదయం సుప్రభాత సేవ, శ్రీవారిని అమ్మవార్లను పెండ్లి కుమారుని పెళ్లి కుమార్తెలను చేయుట, ధ్వజారోహణ పూజలు నిర్వహించనున్నారు.

ఈసీనగర్ కాలనీ సమగ్రాభివృద్ధికి కృషి

మాట్లాడుతున్న సొసైటీ కమిటీ అధ్యక్షుడు శ్రావణ్‌కుమార్‌గౌడ్

చర్లపల్లి, ఏప్రిల్ 28 : డివిజన్ పరిధి ఈసీనగర్ కాలనీ సమగ్రాభివృద్ధికి కృషి చేస్తున్నామని ఈసీనగర్ హౌజ్ బిల్డింగ్ సొసైటీ కమిటీ అధ్యక్షుడు బుడిద శ్రావణ్‌కుమార్‌గౌడ్ పేర్కొన్నారు. డివిజన్ పరిధి ఈసీనగర్ కమ్యూనిటీ హాల్‌లోకాలనీ సర్వసభ్య సమావేశాన్ని సోమవారం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాలనీలో ముఖ్యంగా నెలకొన్న డ్రైనేజీ, తాగునీటి సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటున్నామని ఆయన తెలిపారు. కాలనీలో సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకువస్తే వెంటనే పరిష్కరించేందుకు కృషి చేస్తామన్నారు. అనంతరం 2025ఆర్థిక సంవత్సరానికి బడ్జెట్‌ను వివరించారు. ఈకార్యక్రమంలో కాలనీ ఉపాధ్యక్షుడు సీహెచ్.పద్మిని, ప్రధాన కార్యదర్శి జగ్గారాజు, కోశాధికారి ఇందిరాగౌడ్, కమిటీ సభ్యులు భిక్షపతి, బాలయ్యగౌడ్, మల్లేశ్, బాల్‌రెడ్డి, భానుకుమార్, సత్తిరెడ్డి, ప్రభాకర్ రెడ్డి, కృష్ణారెడ్డి,కాలనీవాసులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులను సకాలంలో పూర్తి చేయాలి

యూజీడీ పనులను పరిశీలిస్తున్న మాజీ చైర్మన్ పావని జంగయ్య యాదవ్

ఘట్‌కేసర్, ఏప్రిల్ 28: మున్సిపల్ పరిధిలో చేపట్టిన అభివృద్ధి పనులను సకాలంలో పూర్తిచేసి ప్రజలకు అందుబాటులో తీసుకురావాలని ఘట్‌కేసర్ మున్సిపల్ మాజీ చైర్ పర్సన్ పావని జంగయ్య యాదవ్ అన్నారు. మున్సిపల్ పరిధిలోని 15వ వార్డులో నిర్మాణంలో ఉన్న అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులను సోమవారం ఆమె పరిశీలించారు. వర్షాకాలం సమీపిస్తున్నందున వెంటనే పనులు పూర్తి చేసి అందుబాటులోకి తీసుకువచ్చి ప్రజల సమస్యలను పరిష్కరించనున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఖయ్యూం, గణేష్ యాదవ్, స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

పశువులకు టీకాలు తప్పక వేయించాలి

ఘట్‌కేసర్, ఏప్రిల్ 28: పశువులకు ప్రతి రైతు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేయించి ఆరోగ్యాలను పరిరక్షించాలని మండల పశు వైద్యాధికారి పద్మిని సూచించారు. ఘట్‌కేసర్ మున్సిపల్ ఘనపూర్‌లోని సోమవారం ఆవులు, గేదెలకు గాలికుంటు టీకాలు వేశారు. గ్రామంలోని 179 గేదెలు, 2 ఆవులకు గాలికుంటు టీకాలు వేశారు. మండల పరిధిలోని అన్ని గ్రామాలకు చెందిన పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేయనున్నట్లు తెలిపారు.కార్యక్రమంలో పశు వైద్య సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

ఘనపూర్‌లో పశువులకు టీకాలు వేస్తున్న డాక్టర్ పద్మిని

కరాటేలో మేడ్చల్ విద్యార్థుల ప్రతిభ

పతకాలను సాధించిన మేడ్చల్ విద్యార్థులు

మేడ్చల్, ఏప్రిల్ 28: నగరంలోని సరూర్ నగర్ ఇండోర్ స్టేడియంలో ఆదివారం జరిగిన ఫస్ట్ ఇండో-నేపాల్ ఇంటర్నేషనల్ మార్షల్ ఆర్ట్స్ చాంపియన్ షిప్ పోటీల్లో మేడ్చల్ పట్టణానికి చెందిన యూనివర్సల్ 369 కరాటే అకాడమీ విద్యార్థులు ప్రతిభ చూపారు. అండర్ 14 విభాగంలో అక్షయ కటాస్,కుమ్మితేలో బంగార పతకం, అండర్ 10 విభాగంలో వరుణ్ తేజ్, గోవింద్ గుప్తా బంగార పతకాలు, మున్నా కుమార్ అండర్ 20 విభాగంలో బంగారు పతకం, భువన్ కుమార్ అండర్ 18 విభాగంలో బంగారం పతకం, 14 ఏళ్లలోపు విభాగంలో అమూల్య, 18 ఏళ్లలోపు విభాగంలో గణేశ్, 14 ఏళ్లలో విభాగంలో ఆదిత్య, డేనియల్, 12 ఏళ్లలోపు విభాగంలో అభిమన్యు బంగారు పతకాలను సాధించారు. వీరభద్ర సీనియర్ కేటగిరీలో బంగార పతకంతో పాటు గ్రాండ్ ఛాంపియన్‌షిప్, రూ.5వేల నగదు, ట్రోఫీతో అందుకున్నారు. ప్రతిభ చూపిన విద్యార్థులను జయంత్ రెడ్డి, విఠల్, గోపన్న, గజేందర్, వీణ, ఖలీల్, అక్షయ, సాయికుమార్ సోమవారం ఘనంగా సత్కరించారు.

వైభవంగా ఆరాధనోత్సవాలు

బాలానగర్ : భగవాన్ శ్రీసత్య సాయిబాబా ఆరాధనోత్సవాలు ముగిశాయి. సమితి కన్వీనర్ శ్రీ కృష్ణమోహన్ రెడ్డి, మోహన్ రావు, రమణారెడ్డి ఆధ్వర్యంలో సోమవారం ఓల్డ్ బోయినపల్లిలో సుప్రభాత సేవ సంకీర్తనపై కార్యక్రమాలు వైభవంగా జరిగాయి. సాయంత్రం సమితి కన్వీనర్, బాలవికాస్ గురువులు శ్రీమతి అనిత, ఉదయ్, మహిళా కో-ఆర్డినేటర్ రమాదేవి, బాలవికాస్ విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. స్వామివారికి పల్లకీ సేవ తర్వాత మంగళహారతితో కార్యక్రమం ముగించారు.

వాచ్‌మెన్‌పై పోకిరీల దాడి..

కేసు నమోదు

దుండిగల్ : వాచ్‌మెన్‌పై పోకిరీలు దాడికి పాల్పడిన ఘటన బాచుపల్లి పీ ఎస్ పరిధిలో వెలుగులోకి వచ్చింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్, శ్రీనివాస్‌నగర్ కాలనీలో కపాడియా అపార్ట్‌మెంట్‌లో సన్యాసిరావు వాచ్‌మెన్‌గా పనిచేస్తూ కుటుంబ సభ్యులతో ఉంటున్నారు. అతడి కొడుకుతో కొందరు క్రికెట్ ఆడే విషయంలో ఆదివారం సాయంత్రం గొడవ జరిగింది. ఆరుగురు యువకులు వాచ్‌మెన్ కొడుకుపై దౌర్జన్యానికి దిగగా అడ్డుకోపోయిన సన్యాసిరావు, అడ్డొచ్చిన కుటుంబసభ్యులపై దాడి చేశారు. ఘటనతో కొంతసేపు ఉద్రిక్త వాతావరణం నెలకొన్నది. బాధితుడి ఫిర్యాదు మేరకు బాచుపల్లి పోలీసులు ఆరుగురిని అదుపులోకి తీసుకుని కేసు నమోదు చేశారు. ఐదుగురు మైనర్లు ఉన్నట్లు పేర్కొంటున్నారు.

మండల పరిషత్ కార్యాలయం వెలవెల

ఎవరు రాకపోవడంతో వెలవెలబోతున్న మండల పరిషత్ కార్యాలయం

కీసర, ఏప్రిల్ 28: మండలంలోని గ్రామాలన్ని నాగారం, దమ్మాయిగూడ మున్సిపాలీలో విలీనం చేయడంతో మండల పరిషత్ వ్యవస్థ ఒక్కసారిగా కనుమరుగైంది. మండల పరిషత్ పరిధిలో ఉన్న 12 పంచాయతీలన్నీ రెండు మున్సిపాల్టీల్లో విలీనం కావడంతో మండల పరిషత్ వైపు ఎవరు చూడటం లేదు.ఎప్పుడు చూసిన రద్దీగా ఉండే ఈ కార్యాలయం ఒక్కసారిగా వెలవెలబోతుంది. ఒకరిద్దరు అధికారులు ఉన్నా వారు ఎప్పుడు వస్తారో ఎప్పుడు పోతున్నారో అర్థం కాని పరిస్థితి నెలకొంటుంది. ఇంకో కొన్ని రోజులయితే మండల పరిషత్ బోర్డు మార్చే సి ఈ కార్యాలయం కూడా మున్సిపాల్టీకి అవసరమైన కార్యాలయంగా మార్చే అవకాశం ఉంది.

83 ఏండ్ల వృద్ధురాలి నేత్రదానం

కొండాపూర్ : చందా నగర్‌లో 83 ఏండ్ల వృద్ధురాలి నేత్రదానానికి కుటుంబ సభ్యులు ముందుకు వచ్చారు. బీహెచ్ఈఎల్ రిటైర్డ్ ఉద్యోగి, చందానగర్ డివిజన్ రాజేందర్ రెడ్డి నగర్ కాలనీ అధ్యక్షులు కుంట రఘుపతి రెడ్డి తల్లి రాజమణి (83), సోమవారం మృతి చెందడంతో, కుటుంబ సభ్యులు నేత్రదాన సంచాలకర్త అల్లం పాండురంగారావు, పులిపాటి సుధాకర్ నేను సంప్రదించి నేత్రదానానికి ముందుకు వచ్చారు. ఎల్వీ ప్రసాద్ కంటి హాస్పిటల్ సహకారంతో రాజమణి కండ్లను ఇద్దరు అంధులకు ప్రసాదించేలా ఏర్పాటు చేశారు. నేత్రదానానికి ముందుకు వచ్చిన రాజమణి కుటుంబ సభ్యులను నేత్రదాన సంచాలకులు ప్రత్యేకంగా అభినందించారు.

పుస్తక పఠనం అలవాటు చేసుకోవాలి

- ఓపెన్ లైబ్రరీ ఫోరమ్ వ్యవస్థపకురాలు ఆకర్షణ సతీష్

జవహర్‌నగర్, ఏప్రిల్ 28: పుస్తకాలు మనిషిలోని మేధో సంపత్తిని పెంపొందిస్తాయని, ప్రతి ఒక్కరూ పుస్తక పఠనం అలవాటు చేసుకోవాలని యూఎస్ కాన్సులేట్ జనరల్ జెన్నిఫర్ లార్సన్ అన్నారు. జవహర్‌నగర్ కార్పొరేషన్‌లోని సేవాభారతి ట్రస్టు మహిళా శిక్షణ కేంద్రంలో సోమవారం ఓపెన్ లైబ్రరీ ఫోరమ్ వ్యవస్థపకురాలు ఆకర్షణ సతీష్ ఆధ్వర్యంలో మహిళల కోసం లైబ్రరీని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి యూఎస్ కాన్సులేట్ జనరల్ జెన్నిఫర్ లార్సన్, మహిళా భద్రతా విభాగం డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ జనరల్ ఆఫ్ పోలస్ రెమా రాజేశ్వరీ ఐపీఎస్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. వారు మాట్లాడుతూ.. సమాజంలో అర్థవంతమైన మార్పును తీసుకురవడానికి వయస్సు అడ్డంకి కాదనీ.. ఆకర్షణ సతీష్ ఓపెన్ లైబ్రరీలను స్థాపించి ఎందరో మహిళలకు స్ఫూర్తిదాయకంగా నిలుస్తుండటం అభినందనీయమని అన్నారు. ప్రతి ఒక్కరూ పుస్తకాలను చదవడం జీవితంలో భాగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సేవాభారతి ట్రస్టు సభ్యులు, విద్యార్థులు పాల్గొన్నారు.

లైబ్రరీ ప్రారంభోత్సవంలో చిన్నారులతో అతిథులు

ఇంట్లో చోరీ

పీర్జాదిగూడ ఏప్రిల్ 28: బంధువుల ఇంటికి వెళ్లొచ్చేసరికి ఇంటి తాళాలు పగలగొట్టి నాలుగు తులాల బంగారు ఆభరణాలు చోరీ జరిగిన సంఘటన మేడిపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసుల కథనం ప్రకారం... బోడుప్పల్ ద్వారకానగర్ కాలనీ పేస్-2లో నివాసముంటున్న బాదుల మనోజ్‌కుమార్ ప్రైవేట్ ఉద్యోగి. ఈనెల 24న కుటుంబ సభ్యులతో కలిసి నగరంలోని బీహెచ్ఈఎల్ లింగంపల్లిలో ఉంటున్న తన మామ ఇంటి వెళ్లాడు. తిరిగి ఆదివారం రాత్రి వచ్చి చూసేసరికి ప్రధాన ద్వారం తాళం పగలగొట్టి ఉండటం కనిపించింది. లోపలికి వెళ్లి చూసేసరికి బీరువాలో ఉన్న నాలుగు తులాల బంగారు ఆభరణాలు, 15 తులాల వెండి గొలుసులు కనిపించకపోవడంతో చోరీకి గురైనట్లు తెలుసుకున్న బాధితుడు మేడిపల్లి పోలీసులకు ఫిర్యాదు చేశాడు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

అక్రమ నిర్మాణం తొలగించాలని

మహిళల ఫిర్యాదు

ఉప్పల్, ఏప్రిల్ 28: సెట్ బ్యాక్ స్థలంలో అక్రమంగా భవన నిర్మాణాలు చేపడుతున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని జీహెచ్ఎంసీ అధికారులకు మహిళలు ఫిర్యాదు చేశారు. ఉప్పల్ నాగోల్ ప్రధాన రహదారి సమీపంలో భవన నిర్మాణం పూర్తి చేశాక, అందులో సెట్‌బ్యాక్ స్థలంలో రేకులతో కమర్షియల్ షెడ్ నిర్మాణం చేపడుతున్నారని, ఇలాంటి అక్రమ నిర్మాణాన్ని తొలగించాలని ఉప్పల్ సర్కిల్ కార్యాలయంలో డిప్యూటీ కమిషనర్, టౌన్ ప్లానింగ్ అధికారులకు సోమవారం నిర్వహించిన ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు. ఉన్నతాధికారులు స్పందించి చర్యలు చేపట్టాలని కోరారు. అక్రమ నిర్మాణంపై ఫిర్యాదు చేసినప్పటికీ అధికారులు జాప్యం చేయడంపై పలు అనుమానాలకు తావిస్తోంది.

PUBLIC NOTICE

General public are hereby informed that through this Notice that my client Sri Shankar Reddy Enugu, S/o. Enugu Penta Reddy, Aged: 60 years, Occ: Business, R/o. H.No. 5-1-13, Rampally Village, Keesara Mandal, Medchal-Malkajgiri Dist., Telangana, he is the absolute Owner and peaceful possessor the Plot No. 17, admeasuring 222.22 Sq.yds. or 185.77 Sq.mtrs. in Survey No. 406 and bounded by North: Plot No. 16, South: Plot No. 18, East: Plot No. 22, West: 30-00 wide Road, situated at Village & Gram Panchayat Rampally, Keesara Sub-Dist. Shamirpet, Dist. RangaReddy and reported at that the Link Sale Deed bearing No. 709/1999, Dated 10-03-1999, Regd. Office at Shamirpet (1516), S.R.O. the same is misplaced/Lost while traveling on bike towards Rampally to Keesara on 25-10-2024, so on behalf of my client all are requested to return the same to my client or my Office and cautioned not to transact with the said property if anybody try to indulge themselves in to fanciful litigation is deem to be at their own risk and civil criminal cases will be initiate against them.

Sd/- M/S. MAHESH KOMPELLI,
Advocate
Office: Flat No. 205, 2nd Floor,
Mehtab Arcade, Opp. Ganesh Temple,
Tarnaka, Secunderabad-17,
Mobile No. 9666624948.